విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల,సిద్దిపేట మంగళవారం 26 మే 2025 పేజీలు : 5 వెల : 2.00

### పోలీస్ శాఖ లోనే కాకుండా ఇతర శాఖలోనూ ట్రాన్స్ జెండర్లలను

# నియమించే ఆలోచన మంత్రి సీతక్క



తెలంగాణ మోడల్ ఆదర్శంగా ఇతర రాష్ట్రాలు కూడా ఫాలో అవుతున్నాయి. ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్ లను నియమించేందుకు ముందుకు వస్తున్నాయని, దీంతో దేశానికి ఆదర్శంగా తెలంగాణ నిలుస్తోందని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో ట్రాఫిక్ అసిస్టెంట్లుగా విధులు నిర్వర్తిస్తున్న ట్రాఫిక్ జెండర్ లతో మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సమావేశం అయ్యారు.హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, మహిళా శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి అనిత రామచంద్రన్, వృద్ధులు దివ్యాంగులు ట్రాన్స్జెంటర్ల శాఖ జాయింట్ డైరెక్టర్ శైలజ, ప్రముఖ రచయిత్రి, మహిళా హక్కుల నేత కొండవీటి సత్యవతి, ప్రజ్వల ఫౌండేషన్ ప్రతినిధులు, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈసందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ట్రాఫిక్ అసిస్టెంట్లుగా ట్రాన్స్ జెండర్లు తమ సత్తాను చాటుతున్నారన్నారు. పోలీస్ శాఖ లోనే కాకుండా ఇతర శాఖలోనూ ట్రాన్స్ జెండర్లలను నియమించే ఆలోచనలో సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. వివక్షత లేకుండా అన్ని రంగాల్లో వారికి అవకాశాలు కల్పిస్తామన్నారు. సీఎం ఇచ్చే అవకాశాలను ట్రాన్స్?జెండర్లు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. హైదరాబాద్ ట్రాఫిక్ విధుల్లో ప్రయోగాత్మకంగా ట్రాన్స్ జెండర్లను ట్రాఫిక్ అసిస్టెంట్లుగా నియమకం విజయవంతమైందన్నారు. ట్రాఫిక్ అసిస్టెంట్లు కమ్యూనిటీ సమావేశాలు ఏర్పాటు చేసుకొని.. తోటి ట్రాన్స్ జెండర్ లలో నమ్మకం కలిగించాలన్నారు. ప్రభుత్వ చేయూతను అందుకునేలా వారిని ప్రోత్సహించాలని, ట్రాన్స్ జెండర్ల ఆరోగ్య పరిరక్షణ కోసం త్వరలో మరిన్ని మైత్రి క్లినిక్లను ప్రారంభిస్తామని మంత్రి సీతక్క వివరించారు. మంత్రి సీతక్కకు ప్రభుత్వానికి ట్రాఫిక్ అసిస్టెంట్లు ధన్యవాదాలు తెలిపారు.

### సరస్వతి పుష్కరాలు విజయవంతం మంత్రి శ్రీధర్ బాబు




# సరస్వతి పుష్కరాలు

## ముగింపు వేడుకలు

సరస్వతి పుష్కరాలు విజయవంతం అయ్యాయని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు.సోమవారం సాయంత్రం సరస్వతి ఘాట్ వద్ద రాష్ట్ర దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పుష్కరాలను ఛాలెంజ్ గా తీసుకుని నిర్వహించామని అన్నారు. 12 రోజుల నుండి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పాత్రదారులయ్యారని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. భగవంతుడు పుష్కరాలను నిర్వహించే అవకాశం కల్పించాడని, 40 కోట్ల రూపాయలతో అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పుష్కరాలకు ప్రాతినిధ్యం వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.15 నుంచి 26 వరకు జరిగిన పుష్కరాలకు ఈ ప్రాంత ప్రజలు ఆశీస్సులు అందించారని అభినందించారు. ఎన్నికల నిబంధనలు వల్ల పనులు చేపట్టేందుకు కొద్దిగా ఇబ్బంది కలిగినా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యవేక్షణలో జిల్లా యంత్రాంగం తక్కువ సమయంలో ముఖ్యమంత్రి ఆలోచన మేరకు చేసిన పుష్కరాలు దిగ్విజయం అయ్యాయని తెలిపారు. వర్షం వల్ల అంతరాయం ఏర్పడినా భక్తులకు ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు చేశారని అన్నారు. గోదావరి, ప్రాణహిత, అంతరవాహిని సరస్వతి సంగమంలో మొట్ట మొదటిసారిగా పుష్కరాలు జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. సరస్వతి మాతా 17 అడుగులు విగ్రహాన్ని ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. దాదాపు 30 లక్షల మంది భక్తులు పుణ్య స్నానాలు చేశారని, ఈ ప్రాంతానికి అన్ని లక్షల మంది ఎన్నడూ రాలేదని తెలిపారు. స్వచ్ఛంద సంస్థలు భక్తులకు మంచినీరు, అన్నదానం చేసారని అభినందించారు. రాబోవు గోదావరి పుష్కరాలను మరింత వైభవంగా జరుపుతామని అన్నారు. తెలంగాణలో ఎపుడు ఇలాంటి కార్యక్రమాలు జరగలేదని తెలిపారు. కాశీ పండితులు ప్రతి రోజు సరస్వతీ నవరత్న మాలా కార్యక్రమం నిర్వహించారని తెలిపారు. మీడియా ద్వారా లక్షలాది. మంది భక్తులు వచ్చేలా ప్రచారం చేశారని, టివి ఛానళ్ల ద్వారా వీక్షించే అవకాశం కల్పించారని అభినందించారు. శాఖల సమన్వయం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బ్రహ్మణోత్తములు ప్రతి రోజు వేద మంత్రాలు వల్లించారని అభినందించారు. పుణ్య స్నానాలు సంవత్సరం పాటు చేసేందుకు అవకాశం ఉందని, రాలేని భక్తులు సంవత్సర కాలంలో ఎపుడైనా పుష్కర స్నానాలు చేయొచ్చని తెలిపారు.అందరికీ ధన్యవాదాలు : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు మాట్లాడుతూ సరస్వతి పుష్కరాల నిర్వహణ కోసం అహర్నిశలు కృషిచేసిన అధికారులకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చాలా తక్కువ సమయంలో దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ప్రత్యేక చొరవతో ముందస్తు ప్రణాళికల ద్వారా అధికారులకు సూచనలు జారీ చేస్తూ సలహాలు తీసుకుంటూ అందుకు అనుగుణంగా సరస్వతి పుష్కరాలు విజయవంతానికి కృషి చేశారని అభినందించారు. రానున్న గోదావరి పుష్కరాలకు శాశ్వత సదుపాయాలు కల్పిస్తామని, పుష్కరాల ముగింపు సందర్భంగా చిరుజల్లులు కురవడంతో ఆ దేవతల అనుగ్రహం అందరిపై ఉందని ఆయన పేర్కొన్నారు.

### యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి ఇవే

# అతిపెద్ద ఎయిర్ స్ట్రైక్స్




రష్యా,ఉక్రెయిన్ పై అతిపెద్ద వైమానిక దాడులు చేసింది. డ్రోన్లు, మిసైళ్లతో ఉక్రెయిన్ నగరాలపై విరుచుకుపడింది. ఈ దాడుల్లో 12 మంది చనిపోయారు. పదుల సంఖ్యలో పౌరులు తీవ్రంగా గాయపడ్డారు. శనివారం రాత్రి నుంచి ఆదివారం తెల్లవారుజాము వరకు రష్యా ఈ దాడులు నిర్వహించింది. 2022 ఫిబ్రవరిలో రెండు దేశాల మధ్య యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి రష్యా ఈ స్థాయిలో ఎయిర్ స్ట్రయిక్స్ చేయడం ఇదే మొదటిసారి. 367 డ్రోన్లు.. మిసైళ్లతో రష్యా తమపై దాడి చేసిందని ఉక్రెయిన్ ఎయిర్ ఫోర్స్ ప్రతినిధి యురీ స్తత్ తెలిపారు. రష్యా మొత్తంగా 69 మిసైల్స్, 298 డ్రోన్లు వాడిందని మీడియాకు ఇన్హాత్ వెల్లడించారు. సాధారణ నగరాలపై శత్రు దేశం కనికరం లేకుండా దాడి చేసిందని ఉక్రెయిన్ అధ్యక్షు డు వోలోదిమిర్ జెలెన్ స్కీ మండిపడ్డారు.మొత్తం 30 నగరాలపై రష్యా అటాక్ చేసిందని 'ఎక్స్' లో ఆయన తెలిపారు. దాడికి గురైన ప్రాంతాల్లో కీస్, జైటోమైర్, ఖైమ్ లైంట్ స్కీ, టెర్నోపిల్, చిర్నిహివ్, సుమై, ఒడెసా, పోల్టావా, ఖో, మైకోలైవ్, ఖర్కివ్, చెర్కాసీ ఏరియాలు ఉన్నాయని వివరించారు. ఈ దాడుల్లో నివాస భవనాలు ధ్వంసం అయ్యాయని కొన్నింటికి డ్యామేజ్ జరిగిందన్నారు. రష్యాపై వెంటనే వెస్టర్న్ దేశాలు మరిన్ని ఆంక్షలు విధించా అని ఆయన డిమాండ్ చేశారు. ఆంక్షలు విధిస్తే తప్ప రష్యాను ఎదుర్కోలేమని చెప్పాడు. కాగా, తమ దేశంపై ఉక్రెయిన్ 110 ఉక్రెయిన్ డ్రోన్లతో అటాక్ చేసేందుకు యత్నించిందని, వాటన్నింటినీ కూల్చివేశామని రష్యా రక్షణ శాఖ తెలిపింది.

### తెలుగు రాష్ట్రాల ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు




భారత వాతావరణ శాఖ ప్రకారం తెలుగు రాష్ట్రాల్లో గతం కంటే ముందుగా ప్రవేశిస్తున్న రుతుపవనాలు.భారత వాతావరణ శాఖ ప్రకారం, ఈసారి నైరుతి రుతుపవనాలు చురుకుగా కదులుతూ, రెండు రోజుల వ్యవధిలో రాష్ట్రం మొత్తం మీద విస్తరించే అవకాశముంది. ఈ పరిణామం రైతులకు ఉత్సాహాన్నివ్వడమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా సాగునీటి లభ్యత, నీటి వనరుల నిల్వ, పౌర అవసరాలకూ ఊతమిస్తోంది. వర్షాకాలం అర్ధం, తెలంగాణ రైతులకు కొత్త పంటల సాగుకు శ్రీకారం. ఈ నేపథ్యంలో అధికారులు కూడా వ్యాప్తంగా ఖరీఫ్ (ఖరీఫ్ పంటల కాలం) సీజన్కు అవసరమైన ఏర్పాట్లు ప్రారంభించారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

సోలార్ గృహ విద్యుత్ ఉత్పత్తి రంగంలో
సరికొత్త శకం...
మన జమ్మికుంటలో...
PM-సూర్య ఘర్ మఫ్త్ బిజిలీ యోజన
తక్కువ ఖర్చుతో సోలార్ ప్యానల్స్
ఎంపిక కోసం ఇప్పుడే సంప్రదించండి...
కార్తికేయ సోలార్ పవర్
SOLAR HOME
సిటికేబుల్ లైన్, పద్మశాలి భవన్ ప్రక్కన, పాత గ్రేన్ మార్కెట్ రోడ్, జమ్మికుంట.
సెల్ : 98499 96007 - బచ్చు తిరుపతి
సెల్ : 98496 58606 - కంకణాల సురేందర్‌రెడ్డి
ప్రధాన మంత్రి సూర్య ఘర్ ఉచిత సోలార్ విద్యుత్ ఉత్పత్తి పథకంలో భాగంగా ప్రతి ఇంటిపై 3KW యూనిట్‌ని ఇన్‌స్టాల్ చేయడం ద్వారా నెలకు 300 ఆపైన విద్యుత్ యూనిట్స్‌ని ఉత్పత్తి చేసి కేంద్ర ప్రభుత్వ వారు అందించే 78,000 రూ॥ సబ్సిడీని అందుకోవచ్చు.
ప్రొడక్ట్ వారంటీ వివరాలు :
- 25-30 సం॥ల ప్యానెల్ వారంటీ
- 7-10 సం॥ల ఇన్వర్టర్ వారంటీ మరియు 5 సంవత్సరాల సర్వీస్ వారంటీ
కావలసిన ఏరియా రూఫ్ టాప్ మీద లేదా రేకుల షెడ్ మీద 200-250 SFT
V-GUARD TATA POWER SOLAROOF adani Solar PREMIER SOLAR
3KW యూనిట్‌ని పూర్తి ప్రాజెక్ట్ ధర రూ॥ 2,10,000/- మరియు 10,000/- రూ॥ ప్రతి కస్టమర్‌కు అదనంగా ఖర్చు అవుతుంది
1. Load Expansion Charges Rs. 1650/- per kilowatt (Expansion up to 3kilo watt by Customer)
2. Net Metering Charges Rs. 2950/-
3. TS REDCO fees Rs. 1850/-
4. Civil work cost approximately Rs. 2000/-
EMI ఆప్షన్ అందుబాటులో ఉంది
SBI Union Bank of India
Prime Minister Surya Ghar Yojana Scheme

| S.No | Solar System Capacity | Total Project Cost (Customer To Pay Vendor) | DISCOM Feasibility Charges (Pay Online) | Govt. Subsidy (Will be credited to Customer A/C) | Effective Cost for Customer after Receiving Subsidy |
|---|---|---|---|---|---|
| 1 | 1 KW | ₹ 83,000/- | ₹ 2,950/- | ₹ 30,000/- | ₹ 55,950/- |
| 2 | 2 KW | ₹1,44,000/- | ₹ 2,950/- | ₹ 60,000/- | ₹ 86,950/- |
| 3 | 3 KW | ₹2,06,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,31,350/- |
| 4 | 4 KW | ₹2,59,600/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 1,84,550/- |
| 5 | 5 KW | ₹3,24,500/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 2,49,450/- |
| 6 | 6 KW | ₹3,89,400/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,14,350/- |
| 7 | 7 KW | ₹4,54,300/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 3,79,250/- |
| 8 | 8 KW | ₹5,19,200/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 4,44,150/- |
| 9 | 9 KW | ₹5,84,100/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,09,050/- |
| 10 | 10 KW | ₹6,49,000/- | ₹ 2,950/- | ₹ 78,000/- | ₹ 5,73,950/- |

# సమస్యల వలయంలో రెండో వార్డు



**-సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రెండో వార్డు పర్యటన..**

**మే26బీ వరకాల వట్టణం, హన్మకొండ జిల్లా (మన వార్త ప్రతినిధి రమేష్)**

పరకాల పట్టణంలోని రెండవ వార్డులో సిపిఎం నాయకులు పర్యటన చేయడం జరిగింది. పరకాల పట్టణ కార్యదర్శి బొచ్చు కళ్యాణ్ మాట్లాడుతూ కంకర పోసి రెండు సంవత్సరాలు దగ్గర పడుతున్న కనీసం నిమ్మకు నీరెత్తనట్టుగా వ్యవహరిస్తున్న అధికారులు ప్రజల గోస పట్టించుకోరా. వర్షాకాలం వస్తే చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు తీవ్రమైన ఇబ్బంది పడుతున్న కనీసం స్థానిక ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం చాలా బాధాకరమన్నారు. రోడ్ల మీదనే చెట్లు మొలవడం వల్ల చిన్న పిల్లలకు వర్షాకాలం వివిధ రకాల వ్యాధులు వచ్చే పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే స్పందించి రెండోవార్డులో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. లేదంటే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని కళ్యాణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మడికొండ ప్రశాంత్, బొచ్చు హేమంత్, సాయి తేజ, బొచ్చు కిరణ్ పాల్గొన్నారు.

# ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలి



**చిన్న శంకరంపేట మే 26(మన వార్తా ప్రతినిధి నరేందర్)**

భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పకుండా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి లక్ష్మీప్రవీణ్ అన్నారు ఈ సందర్భంగా చిన్న శంకరం మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ మాట్లాడుతూ భూమి కలిగిన ప్రతి రైతు తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆయన రైతులను కోరారు, కేంద్ర ప్రభుత్వ స్కీములు వర్తింప చేయాలంటే తప్పకుండా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకొని భూ ఆధార్ కార్డు పొందాలని ఆయన తెలిపారు, భూ ఆధార్ కార్డు పొందేందుకు రైతులు ఆధార్ కార్డు, పట్టాదార్ పాస్ బుక్ తో పాటు, ఆధార్ కార్డుకు లింక్ అయినా మొబైల్ వెంట తీసుకురావాలని ఆయన తెలిపారు, మండల కేంద్రంలో రైతు వేదిక వద్ద ఆధార్ కార్డు జిరాక్స్ పట్టాదారు పాస్ బుక్ జిరాక్స్ కాపీలను వ్యవసాయ అధికారులకు రైతులు అందించాలని ఆయన తెలిపారు.


# సబ్సిడీపై అందుబాటులో ఉన్న జీలుగు విత్తనాలు



**నార్సింగి మే 26(మన వార్త ప్రతినిధి నరేందర్)**

నార్సింగి మండల వ్యవసాయ శాఖ కార్యలయం లో సబ్సిడీపై పచ్చి రొట్ట జీలుగా విత్తనాలు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ శాఖ ఇన్చార్జి అధికారి హరిప్రసాద్ తెలిపారు. 30 కేజీల జిలుగు విత్తనాలు బస్తా రు. 2137.50/- కు విక్రయిస్తున్నామని వివరించారు. జిలుగు విత్తనాలు కావలసిన రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, తీసుకొని వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించాలని వ్యవసాయ శాఖ అధికారి సూచించారు.

# దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో హుండీ దొంగతనం




**-సీసీ ఫుటేజ్ ద్వారా నిందితున్ని గుర్తించిన పోలీసులు...**

**తూప్రాన్ మే 26 (మన వార్త ప్రతినిధి. పి. ఆంజనేయులు గౌడ్)**

తూప్రాన్ మండలం మల్కాపూర్ ఆదర్శ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయంలో అర్ధరాత్రి దుండగులు చోరీకి పాల్పడ్డారు. గర్భగుడి డోర్ తాళాలను స్టీల్ రాడ్ తో పగలగొట్టి హుండీ డబ్బులను దొంగలించిన దృశ్యాలు సీసీ కెమెరాలో రికార్డు అయ్యాయి. సీసీ ఫుటేజ్ ఆధారంగా నిందితుడు మల్కాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ జహంగీర్ గా పోలీసులు గుర్తించారు. గతంలో దుర్గమ్మ ఆలయ హుండీని సైతం పగలగొట్టి నగదును దోచుకెళ్ళాడు. అలాగే గ్రామానికి చెందిన భేతి శకుంతల ఇంటి తాళాలు పగలగొట్టి నగదు, బంగారం దోచుకెల్లగా శకుంతల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పోలీసు విచారణలో నిందితుడు జహంగీర్ నేరం రుజువు కావడంతో కేసు నమోదయింది. గర్భగుడిలోకి చొరబడి ఆలయ పవిత్రతకు భంగం కలిగించడంతోపాటు హుండీ పగలగొట్టి నగదుతో ఉడయించిన నిందితుడుపై పోలీసులు కఠిన చర్య తీసుకోవాలని ఆలయ ఫౌండర్ అమిరిశెట్టి సతీష్ గుప్తా ఎస్సై శివానందం కు ఫిర్యాదు చేశాడు.

# మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**-మాజీ ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి...**

**గజ్వేల్ మే 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 16 వ వార్డులో దామరకుంట ఐలమ్మ గత కొన్ని రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందింది. విషయం తెలుసుకున్న గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనతరం తక్షణ సహాయంగా 5000 రూపాయలను స్థానిక 16 వ వార్డు అధ్యక్షులు డాకని భిక్షపతి చేతుల మీదుగా అందజేశారు. వారితో పాటు నాయకులు రామచంద్రం, మెతుకు సాయిబాబా, శ్రీరామ్ మల్లేశం, ప్రశాంత్ కుమార్, డాకని స్వామి, నాగరాజు, డాకని పరమేష్, తదితరులు ఉన్నారు.

# వానాకాలం పంటల సాగుపై అన్నదాతలకు అవగాహన కల్పించిన శాస్త్రవేత్తలు



**చిన్న శంకరం పేట మే 26 (మన వార్తా ప్రతినిధి నరేందర్)**

ప్రతి రైతు తమ పంట పొలాల భూసార పరీక్షలు నిర్వహించుకోవాలని భూసార పరీక్షల ఆధారంగానే రసాయన ఎరువులు వాడాలని నత్నాయపల్లి వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త శోభారాణి అన్నారు, చిన్న శంకరంపేట మండలం చెన్నాయిపల్లి గ్రామంలో స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్త అనే కార్యక్రమాన్ని నిర్వహించారు, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ ఆధ్వర్యంలో రైతులకు వానాకాలం పంట సాగుపై అవగాహన కల్పించారు, అనంతరం నత్నాయిపల్లి వ్యవసాయ పరిశోధన శాస్త్రవేత్త శోభారాణి, ఆయిల్ ఫామ్ డిప్యూటీ మేనేజర్ అశోక్ కుమార్ లు మాట్లాడుతూ పొలాలలో పచ్చిరొట్ట జీలుగులాంటివి వాడినట్లయితే భూసారం పెరుగుతుందని అవసరానికి తగ్గ రసాయన ఎరువులు మాత్రమే వాడాలని రైతులకు సూచించారు, అనవసరమైన రసాయనాలు పిచికారి చేయడం వల్ల అనారోగ్య సమస్యలు వస్తాయని, పొలాలలో భూసారం తగ్గి పంట దిగుబడి తక్కువగా వస్తుందని వారు తెలిపారు, ప్రతి రైతు విత్తనాలు నాటే సమయంలో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు, పంట మార్పిడి చేస్తూ సుస్థిర ఆదాయాన్ని పెంపొందించుకోవాలని తక్కువ మోతాదులో యూరియా వాడి సాగు ఖర్చులు తగ్గించుకోవాలని తెలిపారు, ఆయిల్ ఫామ్ పంట నాటిన నాలుగు సంవత్సరాల నుంచి 30 సంవత్సరాల వరకు నిరంతరం ఆదాయం వస్తుందని, కొనుగోలు చేసిన తర్వాత ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా నేరుగా రైతుల ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు, ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తే కోతుల బెడద ఉండదని అంతర్గత పంటలు వేసుకోవచ్చని రైతులు మరింత ఆదాయం పొందే విధంగా ఉంటుందని వారు అన్నారు, ఆయిల్ ఫామ్ పంట సాగు చేస్తే సబ్సిడీపై మొక్కలు అందించడం జరుగుతుందని, అదేవిధంగా డ్రిప్పు పరికరాలు కూడా అందించడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల శాస్త్రవేత్త లక్ష్మణ్, హార్టికల్చర్ ఆఫీసర్ సంతోష్, ఆయిల్ ఫామ్ మండల ఫీల్డ్ ఆఫీసర్ సుజాత, వ్యవసాయ విస్తీర్ణ అధికారి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి



**హన్మకొండ మే26(మనవార్త ప్రతినిధి)**:ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసి కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు తలమానికంగా. జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్ లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్ కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్ లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకుముందు హైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడిక ల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర, ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కె ఎం సి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎం జి ఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహారం పంపిణీ



**గజ్వేల్ మే 26 (మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహారం పంపిణీ సోమవారం 4 వ సంవత్సరం 330 రోజులకు చేరుకుంది ఈ సందర్భంగా లయన్ నంగునూరి సత్యనారాయణ, లయన్ పరమేశ్వర చారి మాట్లాడుతూ మానవ సేవే మాధవ సేవ అని లయన్స్ క్లబ్ సభ్యుల సహకారంతో ప్రతి రోజు ఉదయం ప్రభుత్వ దవాఖాన వద్ద అల్పాహారం పంపిణీ చేయడం జరుగుతుందని అందులో భాగంగా ఈ రోజు నుండి వచ్చే 15 రోజుల వరకు కీర్తిశేషులు కొమురవెల్లి పెంటయ్య జ్ఞాపకార్థం అల్పాహార దాతలు కొమురవెల్లి వజ్రమ్మ వారి కుమారుడు, కోడలు కొమురవెల్లి సుధాకర్ రమాదేవి, మనుమడు మనుమరాలు సాయి సుధీర్, సాయి తేజస్వి మరియు వారి కుటుంబ సభ్యుల సహకారంతో అల్పాహారం అందజేయడం జరుగుతుందని ఇంత చక్కటి కార్యక్రమానికి సహకరించడానికి ముందుకు వచ్చిన కొమురవెల్లి సుధాకర్ రమాదేవి దంపతులు అభినందనీయులు అని అన్నారు, ఈ కార్యక్రమంలో లయన్ కొమరవెల్లి సుధాకర్, లయన్ మల్లేశం గౌడ్, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ దొంతుల సత్యనారాయణ, డాక్టర్ ప్రశాంతి, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎంపీ డా.కడియం కావ్య ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ మే26(మనవార్త ప్రతినిధి)**: గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 49వ డివిజన్ ఇందిరమ్మ కాలనీలో ఎంపీ లాడ్స్ నిధుల నుండి 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ. కాంగ్రెస్ హయాంలోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రతి ఊరికి రోడ్డు సౌకర్యం కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఏనుగుల మానస రాంప్రసాద్, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలి

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్..**

**ములుగు మే 26 మనవార్త**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్ష సమావేశం నిర్వహించారు. జూన్ 2న కలెక్టరేట్ ఆవరణంలో జరిగే రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుక సందర్భంగా చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఆయా శాఖల వారీగా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అట్టహాసంగా వేడుకలు జరిగేలా ఆయా శాఖలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. వివిధ వర్గాల వారి కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా సమగ్ర వివరాలతో జిల్లా ప్రగతి నివేదిక రూపొందించాలని ఆదేశించారు. వేడుకల సందర్భంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడకుండా చర్యలు తీసుకోవాలని ట్రాన్స్కో అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆభా అభియాన్ క్యాంపులు

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**



**ములుగు మే 26 మనవార్త**

జూన్ 15 నుండి 30 వరకుధర్తీ ఆభా అభియాన్ క్యాంపులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అధికారులతో ధర్తీ ఆభా అభియాన్ కార్యక్రమంపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 15 నుండి 30 వరకు ధర్తీ ఆభా అభియాన్ క్యాంపులను ప్రతి గ్రామంలో నిర్వహించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు.ఈ క్యాంపులలో ఆధార్ కార్డు, రేషన్ కార్డ్ ఆయుష్మాన్ భారత్ కార్డ్ పీఎం జే ఏ వై, క్యాస్ట్ సర్టిఫికెట్, డొమెసియల్ సర్టిఫికెట్, కిసాన్ క్రెడిట్ కార్డ్ కే సి సి, పి యం కిసాన్, జన్ ధాన్ అకౌంట్, ఇన్సూరెన్స్ కవరేజ్ పి ఎం జె జె బి వై/ పీఎం ఎస్బిఐ, సోషల్ సెక్యూరిటీ ఓల్డ్ ఏజ్ పెన్షన్, విడో పెన్షన్,దివ్యాన్ పెన్షన్, ఎంప్లాయిమెంట్ అండ్ లివింగ్ హెూల్ స్కీమ్ తదితర స్కీములకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరించాలని సూచించారు.ప్రతి గ్రామంలోని ప్రజలు ఇట్టి సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకుల దాడి చేయడం సిగ్గుచేటు

**-మాజీ వైస్ ఎంపీపీ సుధగోని శ్రీనాథ్ గౌడ్...**



**ఇల్లంతకుంట మే 26 (మన వార్త ప్రతినిధి):**రాజన్న సిరిసిల్ల జిల్లా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పై కాంగ్రెస్ నాయకులు దాడి చేయడం సిగ్గు చేటు అని ఇల్లంతకుంట మండల మాజీ వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్ సోమవారం రోజున ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా శ్రీనాథ్ గౌడ్ మాట్లాడుతూ సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం పైకి దాడికి వచ్చిన కాంగ్రెస్ నాయకులను అడ్డుకోకుండా,అక్కడ అడ్డుకున్న బి.ఆర్.ఎస్ నాయకుల పై లాఠీచార్జ్ చేయడం దుర్మార్గం అని అగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రెస్ నాయకులను సూటిగా అడుగుతున్న గత 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క రోజైనా సీఎం కేసీఆర్ ఫోటో పెట్టారా అని అన్నారు.నేడు మంత్రులుగా ఉన్నవారు,నాడు ప్రతిపక్షంలో ఉన్న బట్టి విక్రమార్క గానీ,ఉత్తంకుమార్ రెడ్డి,సీతక్క లాంటివారు నాడు నాటి సీఎం కేసీఆర్ ఫోటో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాలలో పెట్టారా అని అన్నారు.కేసీఆర్ ఫోటో పెట్టాలని నాడు బి.ఆర్.ఎస్ నాయకులు ఏమన్నా దాడులు చేశారా అని అన్నారు.ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యేలు వారి కార్యాలయంలో అధికార పార్టీకి సంబంధించిన ముఖ్య మంత్రుల ఫోటోలు పెట్టాలని రూల్స్ బుక్ లు ఏమన్నా ఉన్నాయా అని అన్నారు.మరి అట్లయితే దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఫోటోలను ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన కాంగ్రెస్ గాని మిగతా పార్టీ నాయకులు వారి కార్యాలయంలో,ఎంపీ క్వార్టర్సులలో పెట్టుకుంటున్నారా అని అన్నారు,ఇప్పటికి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం బుద్ధి తెచ్చుకొని పాలనా మీద దృష్టి పెట్టాలని అన్నారు,కాంగ్రెస్ నాయకులు ఇటువంటి చిల్లర పనులు చేస్తే రానున్న రోజుల్లో ప్రజలే బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

## మంత్రి బండి సంజయ్ చిత్రపటానికి వినతి పత్రం అందజేత



**జమ్మికుంట, మే 26( మన వార్త ప్రతినిధి ):**జమ్మికుంట మండల యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో కేంద్ర సహాయ మంత్రి కి వినతి పత్రాన్ని అందజేశారు. పట్టణంలోని పాత అంబేద్కర్ కూడలి వద్ద కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ చిత్రపటానికి మండల యూత్ కాంగ్రెస్ నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా సెక్రెటరీ సజ్జు, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ లు మాట్లాడుతూ జమ్మికుంట ఆదర్శ రైల్వే స్టేషన్ లో కొత్తపల్లి నుండి జమ్మికుంటకు ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణాన్ని త్వరితగతిన నిర్మాణం ప్రారంభించాలని, కరీంనగర్ నుండి తిరుపతికి వెళ్లే రైలును వారానికి ఒకసారి నడిచే ఎక్స్ ప్రెస్ రైలును రోజు నడిపించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా పలు సూపర్ ఫాస్ట్ ఎక్స్ ప్రెస్ లను దానాపూర్, నవజీవన్, దక్షన్ ఇతర రైళ్లను జమ్మికుంట లో ఆపే విధంగా చూడాలని కోరారు. జమ్మికుంట - హుజురాబాద్ నియోజకవర్గం ప్రజల అభివృద్ధి గానీ, ఈ ప్రాంతం అభివృద్ధి గానీ ఎంపీగా గెలిచినప్పటి నుండి నేడు కేంద్ర సహాయక మంత్రిగా ఉన్నప్పటికి కూడా హుజురాబాద్ నియోజకవర్గాన్ని గాలికి వదిలేసి, బర్రెకు సున్నమేసి ఇది ఆవు అనిపించేలా ప్రజలను మోసం చేస్తూ కాలయాపన చేస్తున్న కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు ఇకనైనా హుజరాబాద్ నియోజకవర్గాన్ని పట్టించుకోని కేంద్రం నుండి రావలసిన నిధులు అన్నిటిని తీసుకొచ్చి జమ్మికుంట మరియు హుజురాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలోనే అపర భద్రాద్రిగా పేరుగాంచి రెండవ దేవస్థానం గల ఇళ్ళందకుంట దేవస్థానానికి నయా పైసా కూడా తీసుకురాలేదని అసహనం వ్యక్తం చేశారు. కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ రామభక్తుడిని నేనని ఎప్పుడు చూసినా రామజపం చేస్తూనే ఉంటాడే తప్ప ప్రజల అభివృద్ధి గాని ప్రాంత అభివృద్ధి గాని,దేవాలయం అభివృద్ధి తనకు అవసరం లేదనట్టుగా ప్రవర్తిస్తూ ఈ నియోజకవర్గాన్ని పట్టించుకోకబడంలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇకనైనా ఈ నియోజకవర్గ ప్రజలను ఈ ప్రాంత అభివృద్ధిని దృష్టిలో ఉంచుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొడ్డె సంధ్య నవీన్, హుజరాబాద్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శులు రోమాల రాజ్ కుమార్, పాతకాల రమేష్, యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల ఉపాధ్యక్షులు రాచపల్లి సాగర్, దేవునూరి వినయ్, ఆకినపల్లి శ్యామ్, ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, యూత్ నాయకులు పతకాల ప్రవీణ్, పచ్చిమట్ల భాను, ఏరెడ్డి సతీష్, రాగల్ల శివ, బండి పవన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం..

**జమ్మికుంట, మే 26( మన వార్త ప్రతినిధి):**

యువతి కనబడడంలేదని యువతి తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సీఐ రామకృష్ణ గౌడ్ తెలిపారు. సిఐ వివరాల ప్రకారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపెల్లి మండలం పిడిసిల్ల గ్రామానికీ చెందిన ఎండీ అమ్జాద్ పాషా కూతురు ఎండి సోనీ( 25) సంవత్సర కాలంగా జమ్మికుంట పట్టణంలోని శ్రీకృష్ణ పిల్లల ఆసుపత్రి లో ల్యాబ్ టెక్నీషియన్ గా పని చేస్తున్నది. రోజు ఉదయం ఆసుపత్రికి వెళ్లి రాత్రి ఏడు గంటలకి ఇంటికి వస్తుండేదని, రోజు మాదిరిగానే ఈ నెల 25 న ఉదయం ఇంటి నుండి ఆసుపత్రికి వెళ్ళింది. తిరిగి సాయంత్రం ఇంటికి రాకపోవడంతో యువతి తండ్రి తను పనిచేసే హాస్పిటల్ కి వెళ్లి ఆసుపత్రి యాజమాన్యాన్ని సంప్రదించగా మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు ఇంటికి వెళతానని పర్మిషన్ తీసుకొని వెళ్ళినది తెలపగా, తెలిసిన బంధువులను, స్నేహితులను తన కూతురి ఆచూకీ కోసం ప్రయత్నం చేయగా ఆచూకీ తెలియకపోవడంతో యువతి తండ్రి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

## మూడు నెలల సన్న బియ్యం పంపిణీపై సమీక్షా సమావేశం



**ములుగు మే 26 మనవార్త**

సోమవారం రోజున కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గౌరవ అడిషనల్ కలెక్టర్ మహేందర్.జి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఇట్టి సమావేశం జూన్ నెలలో ఒకేసారి మూడు నెలల సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి సంబంధించి తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అడిషనల్ కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. ఇట్టి సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల మేరకు జూన్ 1వ తారీకు నుండి 30 వ తారీకు వరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన సన్న ధాన్యం కోటాను ఒకేసారి జూన్ నెలలోనే పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.ఇట్టి సన్న బియ్యం పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా పంపిణీ చేయాలని రవాణా కాంట్రాక్టర్లను సూచించారు. డీలర్లు కూడా మూడు నెలల సరుకుని బియ్యం తీసుకోవడానికి వచ్చిన ప్రతి లబ్ధిదారునికి మూడుసార్లు వేలిముద్ర నమోదు చేయించి మూడు నెలల సరుకుని ఒకేసారి పంపిణీ చేయాలని ఆదేశించినారు. మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ ఇన్చార్జిలను హమాలీలు సరిపడా ఉంచుకోవాలని మరియు బఫర్ గోదాములలో కూడా కాంట మరియు హమాలీలు సరిపడా ఉండాలని గౌరవ అడిషనల్ కలెక్టర్ సూచించారు.జిల్లాలోని ప్రజలందరూ మూడు నెలల సన్నబియ్యాన్ని జూన్ ఒకటవ తేదీ నుండి 30వ తేదీ వరకు రేషన్ షాప్ ల నుండి తీసుకోవాల్సిందిగా కోరినారు.జిల్లా లోని పౌరసరఫరా అధికారులు, మండల తాసిల్దారులు, సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారులు, మండల డిప్యూటీ తహసిల్దార్లు, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు నిరంతరం ఇట్టి పంపిణీ కార్యక్రమాన్ని నిరంతరం పర్యవేక్షిస్తూ ఇలాంటి అవంతర లేకుండా చూసుకోవాలని ఆదేశించినారు. ఇట్టి సమావేశంలో జిల్లా పౌరసరఫర అధికారి సయ్యద్ షా పైసల్ హుస్సేన్ గారు, జిల్లా మేనేజర్ పౌరసరఫరాల సంస్థ బి రామ్ పతి గారు, డివిజనల్ మేనేజర్ గిరిజన కోఆపరేటివ్ కార్పొరేషన్ , ఎటునాగారం వాని ఠాగూర్, వెంకటాపురం జిసిసి మేనేజర్ స్వామి , డిప్యూటీ తాసిల్దార్ పౌరసరఫరా ములుగు మరియు ఏటూరునాగారం , మండల్ లెవెల్ స్టాక్ పాయింట్ ఇన్చార్జులు, స్టేజి 1 %ద% స్టేజ్ 2 రవాణా కాంట్రాక్టర్లు, గోదాం ఇన్చార్జిలు,జిల్లాలోని 9 మండలాల డీలర్ల సంఘం అధ్యక్షులు పాల్గొన్నారు.

## శిక్షణ కార్యక్రమాన్ని సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలి

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**




**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వం అందిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని సర్వేయర్లు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం రోజున భువనగిరి పట్టణంలోని వెన్నెల కళాశాలలో సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొదటి రోజు శిక్షణ కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమానికి 198 మంది సర్వేయర్లు పాల్గొంటున్నారని , వీరిని మొత్తం 10బ్యాచ్ లుగా చేసి రెండు బ్యాచిలుగా థియరీకి , 8 బ్యాచిలు క్షేత్ర స్థాయి గా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. శిక్షణా కార్యక్రమం 50 రోజుల పని దినాలు జరుగుతాయన్నారు. శిక్షణలో భాగంగా సర్వేలో 35 సెక్షన్లు ఉంటాయని వాటికి సంబంధించినవి అన్ని చదివి తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అట్టి వాటికి సంబంధించిన వాల్యూం లను జాగ్రత్తగా చదవాలన్నారు. ముఖ్యంగా సర్వేలు ఫీల్డ్ ట్రాకింగ్ చాలా కీలక మైనదని , ఫీల్డ్ లో భాగంగా రకరకాల భూములను సర్వే చేయాల్సి ఉంటుందన్నారు. సర్వే అనేది జీవితంలో ఒక స్కిన్ లాంటిదని , భూమిని సర్వే చేసే టప్పుడు రక రకాలుగా (వంకర టింకరగా) భూమి కొలత ఉంటుందని దానికి అనుగుణంగా రెక్టాంగిల్ , స్క్వేర్ లేదా ట్రయాంగిల్ ఆకారాలను ఉపయోగిస్తూ భూమి సర్వేను సులభంగా చేయ వచ్చన్నారు. అనంతరం సర్వేకు సంబంధించిన మెటీరియల్ ను శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు జిల్లా కలెక్టర్ హనుమంతరావు అందజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి వేణుగోపాల్ రెడ్డి సర్వేయర్లు పాల్గొన్నారు.

## బాలసదనం సమస్యలపై చర్యలు తీసుకుంటాం

**-యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**



**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బాలసదనం సమస్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.సోమవారం రోజున గ్రీవెన్స్ డే పురస్కరించుకొని కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి 40 విజ్ఞప్తులు ఫిర్యాదులను స్వీకరించడం జరిగింది.అందులో కొన్ని ఇలా..భువనగిరి జిల్లాకు చెందిన బాలల హక్కుల పరిరక్షణ వేదిక నాయకులు కొడారి వెంకటేష్ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు అందిస్తూ జిల్లాలో ఉన్న బాలసదనం మన సమస్యలతో అస్తవ్యస్తంగా ఉందని సమస్యను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తిని అందించారు. బీబీనగర్ మండలం మహాదేవపూర్ కు చెందిన వేణుగోపాల స్వామి టెంపుల్ చైర్మన్ శివారెడ్డి దరఖాస్తు అందిస్తూ ఈ ఆలయం అత్యంత పురాతన మైనదని భక్తుల రాకకు కెమికల్ కంపెనీ విడుదల చేసే నీరు , గాలి అసౌకర్యం కలిగిస్తున్నాయని తగు చర్యలు తీసుకోవాలని ఆలయ చైర్మన్ శివారెడ్డి తోపాటు ప్రభాకర్ , స్వామి రెడ్డి , ఆంజనేయులు , పద్మా రెడ్డి , కరుణాకర్ రెడ్డి , అఖిల్ , రాములు విజ్ఞాపన అందజేశారు. మోట కొండూరు మండలం సింగారం గ్రామానికి చెందిన పన్నాల అనూష దరఖాస్తు అందిస్తూ సర్వే నెంబర్లు 215/1 , 215/5 , 212/1 , 214/1 , 214/4 లలో 14 ఎకరాల భూమి ఉందని , సర్వే కొరకు చాలానా కూడా కట్టి నాలుగు సంవత్సరంల అయిందని ఆయన ఇప్పటివరకు సర్వే చేయడానికి రావడం లేదన్నారు.పోచంపల్లి మండలం జిబ్లగ్ పల్లికి చెందిన సయ్యద్ సుల్తానా భర్త చాంద్ పాషా తన దరఖాస్తు అందిస్తూ ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయినా ముగ్గు పోయడానికి రాలేదని తమకు కారణాలు తెలియవని తగు చర్యలు తీసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డుకు చెందిన ఎడ్ల నరసమ్మ దరఖాస్తు అందిస్తూ తనకు అర్హత ఉన్న ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాలేదన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి పర్య వేక్షించాలని , వెంటనే సమాధానం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వీరారెడ్డి , జెడ్పీ సీఈవో శోభారాణి , డి ఆర్ డి ఓ నాగిరెడ్డి , జిల్లా పంచాయతీ అధికారిని సునంద , ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో మూడ్రోజులు భారీ వర్షాలు...




**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన అధికారి డాక్టర్ కె.నాగరత్న హెచ్చరించారు. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరిక జారీ చేశారు. అదే సమయంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఐదు నుంచి ఏడు డిగ్రీల మేర తగ్గే సూచనలున్నట్టు తెలిపారు. ఆదివారం ఉదయం 8:30 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు 200 ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. సోమవారం నాడు ఆదిలాబాద్ , నిర్మల్ల, నిజామాబాద్ , వికారాబాద్ , సంగారెడ్డి , మెదక్ , కామారెడ్డి , మహబూబ్ నగర్ జిల్లాల్లో , మంగళవారం నాడు భూపాలపల్లి , ములుగు , భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం , మహబూబాబాద్ , వరంగల్ , హన్మకొండ , జనగాం , సిద్దిపేట జిల్లాల్లో , 28న సిరిసిల్ల , కరీంనగర్ , పెద్దపల్లి , భూపాలపల్లి , ములుగు , భద్రాద్రి కొత్తగూడెం , ఖమ్మం , నల్లగొండ , సూర్యాపేట , మహబూబాబాద్ , వరంగల్ , హన్మకొండ , జనగాం , సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశముంది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులు వీచే అవకాశముంది. హైదరాబాద్లో వచ్చే 48 గంటల పాటు ఆకాశం మేఘావృతమై ఉంటుంది. నగరంలో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలున్నాయి. నైరుతి రుతుపవనాలు చురుగ్గా ముందుకు సాగుతూ విస్తరిస్తున్నాయి. కర్నాటకలోని మరికొన్ని ప్రాంతాలకు , గోవా అంతటాశ, మహారాష్ట్ర , మణిపూర్ , నాగాలాండ్ , మిజోరంలోని కొన్ని ప్రాంతాలకు , బంగాళాఖాతంలోని పలు ప్రాంతాలకు వ్యాప్తిచెందాయి.అత్యధిక వర్షం కురిసిన ప్రాంతాలు మాటూరు (నల్లగొండ) 4.5 సెంటీమీటర్లు , రాజంపేట (యాదాద్రి భువనగిరి) 4.2 సెంటీమీటర్లు , ముల్కచర్ల (నల్లగొండ) 3.3 సెంటీమీటర్లు ,పాముకుంట (యాద్రాద్రి భువనగిరి) 3.1 సెంటీమీటర్లు , రాజాపూర్ (మహబూబ్నగర్) 3.0 సెంటీమీటర్లు వర్షపాతం నమోదైనట్లు తెలిపారు.

## వరంగల్ జిల్లాలో ఎంసీపీ ఐ రాష్ట్ర మహాసభలు




**మన వార్త ప్రతినిధి మే 26**

వరంగల్ జిల్లాలో ఏం సిపి ఐ రాష్ట్ర మొదటి మహాసభలు లో ప్రసంగిస్తున్న మొగిలిచర్ల సందీప్. ఈ భారతదేశం సువిశాల సంపన్న సర్వసత్తగా సర్వభామ రాజ్యాధి కారం వారం ప్రసాదించిందని జీవించే హక్కు స్వేచ్ఛ సమానత్వ హక్కులకు రాజ్యాంగం కల్పించిన అంశాలను తుంగలో తొక్కుతున్న ఈ కేంద్ర ప్రభుత్వం ఆటలు ఇక సాగవని అమాయక ఆదివాసి ప్రజలను అడ్డం గోలుగా బలి తీసుకుంటూ కాగారు పేరుతో విధ్వంసాన్ని సృష్టిస్తున్న ఈ కేంద్ర ప్రభుత్వం ఇకనైనా కాగారును నిలుపుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఏజెన్సీ ప్రాంతాలలోఉన్న గ్రామాలలో పోలీసులు ప్రవేశించాలి అంటే ఆ గ్రామంలో ఉన్న అధికారులతో పర్మిషన్ తీసుకొని వారి కార్యకలాపాలకు ఇబ్బందులు కలగకుండా చూసేటందుకు అధికారులతో తప్పనిసరిగా ప్రవేశ దరఖాస్తు స్వీకరించాల్సి ఉంటుంది ఈ విషయాలు తెలియక ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న అమాయక ఆదివాసి ప్రజలను మావోయిస్టులుగా ముద్ర వేసి వారిపై మారణ కాండాన్ని సృష్టిస్తున్న ఈ కేంద్ర ప్రభుత్వ హెూం మంత్రి అమిత్ షా వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు ఇకనైనా ఈ మానవ సంబంధాల విలువలను ఈ కేంద్ర ప్రభుత్వం కాపాడాలని కాగరు పేరుతో సృష్టిస్తున్న ఈ కార్యక్రమాలను వెంటనే నిలుపుదల చేయాలని కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులతో చర్చలు జరిపి వారికి సరైన న్యాయం చేయాలని కాల్పులలో మృతి చెందిన మృతుల కుటుంబాలను ఆదుకోవాలని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ కార్యవర్గ సభ్యులు రాష్ట్ర నాయకులు వివిధ శాఖల కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్యంలో ఇది దారుణం. మాజీ మంత్రి వనమా



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మే 26( మన వార్త ప్రతినిధి )**

సిరిసిల్లలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో, కాంగ్రెస్ నాయకులు రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలంటూ వచ్చి దాడికి తెగబడ్డ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ దుశ్చర్యను అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసుల లాఠీ ఛార్జ్ దారుణమైన చర్య. ఇది పోలీసులు నియంత్రణ కోల్పోయిన సంకేతం మాత్రమే కాదు. ప్రజాస్వామ్య పరిరక్షణకు ముప్పు తెస్తోంది. పోలీసు అన్నలారా. మీరు తెలంగాణ మట్టిలో పుట్టినవారు. మీ కుటుంబాల కష్టాలు, బాధలు మీరు మరిచిపోవద్దు. అధికారుల ఆదేశాల పేరిట సత్యం పక్కకు నెట్టి, అన్యాయానికి బానిసలవుతున్నదే బాధాకరం. కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో ఎవరి ఫోటో పెడతామన్నది వ్యక్తిగత, రాజకీయ నిర్ణయం. ప్రజాస్వామ్యంలో ఇది హక్కు. దానిపై అడ్డంగా దాడులు చేయడం, పోలీసులే తిట్లు మాట్లాడడం, నాయకులను బూతులు తిట్టిస్తూ చితకబాదడం సభ్యసమాజం తలదించుకునే పని. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ దౌర్జన్యానికి నిదర్శనం. ఈ కుట్ర రాజకీయాలకు, రాజ్యాంగం తాళాలు వేసేది కాదు. ఇందుకు కాంగ్రెస్ పార్టీ తప్పక మూల్యం చెల్లించాలి, చెల్లించాల్సిందే. వనమా వెంకటేశ్వరరావు మాజీ మంత్రి

## రుక్మాపూర్ లో మహిళ దారుణ హత్య



**జహీరాబాద్, మే 26 (మన వార్తా):** జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండలం పరిధి రుక్మాపూర్ గ్రామంలో ఓ మహిళ దారుణ హత్యకు గురైంది. ఆదివారం అర్ధరాత్రి రుక్మాపూర్ గ్రామనికి చెందిన రాణెమ్మ ను గుర్తు తెలియని వ్యక్తులు అతి కిరాతకంగా అత్య చేసినట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. రాణేమ్మ తండ్రికి మగ సంతానం లేకపోవడంతో ఆమెకు ఇల్లరికం సంబంధం తెచ్చుకున్నారు. ఆమెకు ఉన్న ఇద్దరు అక్కల్లో ఒకరిని ఝరాసంగం మండలంలోని పోట్ పల్లికి, మరొకరిని మాచునూరు కు పెండ్లి సంబంధం కుదిర్చి ఇచ్చారు. రాణేమ్మకు ఒక కూతురు కలిగిన తరువాత భర్త ఆమెను వదిలి వెళ్ళిపోయాడు. రాణేమ్మ తన కూతురును ఇల్లరికం తీసుకోగా వారు భార్యాభర్తలు టేకూరు గ్రామానికి వెళ్లారు. రాణెమ్మ తల్లి మాచ్నూర్ గ్రామంలో ఉన్న తన కూతురు వద్దకు వెళ్ళింది. ఇంట్లో ఎవరూ లేరని గ్రహించిన దుండగులు ఆమె ఇంట్లోకి చొరబడి హత్య చేశారు. ఆమె వద్ద ఉన్న బంగారు ఆభరణాలు దోచుకుని వెళ్ళిపోయారు. రాణేమ్మ దుండగులను ప్రతిఘటించడంతో ఆమె ఇంటి ముందు వాకిట్లో ఆమె చేతి గాజులు పగినట్లు పడి ఉన్నాయి. విషయం తెలుసుకున్న జహీరాబాద్ డిఎస్పి సైదా నాయక్, జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు తమ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించి శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ఏరియా ఆసుపత్రి తరలించారు. ఫోరెన్సిక్ నిపుణులు సంఘటన స్థలంలో విచారణ నిర్వహించారు. హత్య చేసిన దుండుగుల జాడ కోసం పోలీస్ జాగిలాం సహాయతో పరిశీలిస్తునట్లు, ఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సిపిఐ ఇల్లంతకుంట మండల కార్యదర్శిగా రత్నాకర్ గౌడ్ నియామకం



**జమ్మికుంట/ ఇళ్ళందకుంట, మే 26( మన వార్త ప్రతినిధి):** సిపిఐ ఇల్లంతకుంట మండల కార్యదర్శిగా రత్నాకర్ గౌడ్ నియమించబడ్డారు. భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ఇల్లంతకుంట మండల మహాసభ ఆదివారం మండల కేంద్రంలోజరిగిన కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి మర్రి వెంకటస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని విషయం విదితమే, ఈ సమావేశంలో రత్నాకర్ గౌడ్ ను ఇల్లందకుంట మండల కార్యదర్శిగా నియమిస్తున్నట్లు సంతోషం వ్యక్తం చేస్తూ రత్నాకర్ తెలిపారు. ఈ నియామకానికి సహకరించిన వారికి,పార్టి నాయకులు ధన్యవాదాలు తెలిపారు.

# పార్టీ మీ జాగీరా...?



**-మీరేమైనా గుత్త పట్టారా..?.. అక్కకు హక్కులు లేవా..?**
**-కవితకు మద్దతుగా సోషల్ మీడియాలో ఆమె సన్నిహితుల పోస్టులు.**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

బిఆర్ఎస్ అధినేత కేసీఆరు..కుమార్తె కవిత రాసిన లేఖ వ్యవహారం , కేసీఆర్ చుట్టూ దయ్యాలున్నాయన్న ఆమె వ్యాఖ్యలు ఆ పార్టీలో రోజురోజుకూ మరింత చర్చనీయాంశంగా మారుతున్నాయి. కవితకు మద్దతుగా వాట్సాప్ , సామాజిక మాధ్యమాల్లో పోస్టులు వెల్లు వెత్తుతున్నాయి. కొన్ని పోస్టులు ఆమెకు వ్యతిరేకంగా కూడా త్మా వస్తున్నాయి. అయితే ఆదివారం.. కవితకు అత్యంత సన్నిహితంగా ఉండే ఒకరు పెట్టిన పోస్టు బిఆర్ఎస్ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను టార్గెట్ చేస్తూ పోస్టు ఉంది , పార్టీ అంతర్గత విషయాలు అంతర్గతంగానే మాట్లారాలన్న కేటీఆర్ , పార్టీకి వ్యతిరేకంగా బహిర్గతంగా మాట్లాడిందెవరో చెప్పాలని అందులో పేర్కొన్నారు. కవిత రాసిన లేఖను ఎవరు బహిర్గతం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. తనపై కుట్రలు జరుగుతున్నాయని , పార్టీ స్పందించాలని కవిత అన్నప్పుడు కేటీఆర్ ఎందుకు స్పందించలేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రజా స్వామ్యయుతమైన పార్టీ అని , అందరికీ స్వేచ్ఛ ఉంటుందని చెప్పిన కేటీఆర్..సమన్యాయం ఎందుకు పాటించడం లేదని నిలదీశారు. కేటీఆర్ పై , హరీశ్ రావుపై ఆరోపణలు వస్తే కేసులు వేసేందుకు ముందుండే పార్టీ.. కవిత విషయంలో ఎందుకు అంటీముట్టనట్లు వ్యవహరించిందని ప్రశ్నించారు. పెద్దవారిపై జరుగుతున్న కుట్రలపైనే స్పందించకపోతే సామాన్య కార్యకర్తల పరిస్థి తేంటని నిల దీశారు. వర్కింగ్ ప్రెసిడెంట్ గా మీకు ఎలాంటి బాధ్యతలు లేవా..? అని పోస్టులో ప్రశ్నించారు. పార్టీలో కుట్రలు చేసేవారిని , అంతర్గత విషయాలను బహిర్గతం చేసేవారిని వదిలితే. లేఖ రాసిన వారిని , కుట్రలు ఎదుర్కొంటున్న వారిని అనడంలో కేటీఆర్ ఉద్దేశమేంటో చెప్పాలన్నారు. “కేటీఆర్ చాలా హుషారుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ ఏమైనా మీ జాగీరా..? గుత్త పట్టారా..? అక్కుకు హక్కులు లేవా..?” అని నిలదీశారు. ఈ పోస్టును ఉద్యమకారులు , కవితకు అత్యంత సన్నిహితులైన వారందరికీ పంపించారు. తెలంగాణ విక్ కవిత అక్క , 'వియ్ స్టాండ్ విక్ కవితక్క' పేరుతో సర్క్యులేట్ చేశారు. మరోవైపు శనివారం ఎర్రవల్లి ఫామ్ హౌస్ లో కేసీఆర్ తో ఆయన కుమారుడు , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ భేటీ అయ్యారు. మధ్యాహ్నం అక్కడికి వెళ్లిన కేటీఆర్.. సాయంత్రం వరకు కేసీఆర్ తోనే ఉన్నారు. సందర్భంలో పార్టీలో వ్యక్తమయే ఛిన్నాభిప్రాయాలకు తొందరపడి స్పందించాల్సిన అవసరం లేదని కేసీఆర్ చెప్పినట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఇంటి పరువు రచ్చకెక్కడంతో డ్యామేజ్ కంట్రోల్ ఎలా చేస్తారా.. అని పార్టీ శ్రేణులు ఎదురుచూస్తున్నాయి. కవిత అంశంపై ఎక్కడా ఒకచోట ఫుల్ స్టాప్ పెట్టకపోతే అనవసరంగా విపక్షాలకు ఆయుధాలను ఇచ్చినట్లవుతుందని పార్టీ సీనియర్ నేతలు అభిప్రాయపడుతున్నారు. త్వరగా డ్యామేజ్ కంట్రోల్ చేయకుంటే మున్ముందు ఈ అంశాన్ని అధికార , విపక్షాలు సీరియల్ గా సాగదీసే అవకాశం ఉందని అంటున్నారు.

## స్వర్ణగిరి శ్రీనివాసుడి దివ్య విమాన రథోత్సవం..



**-స్వర్ణగిరీశున్ని నిత్య కళ్యాణ మహోత్సవం.**
**-శోభాయమానంగా వెంకన్న స్వామి తిరి వీధి ఉత్సవ సేవ.**
**-స్వర్ణగిరిలో 4000 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరణ.**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

కలియుగ ప్రత్యక్ష దైవమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో నేటి ఉదయం సుప్రభాత సేవతో మొదలుకొని రాత్రి ఏకాంత సేవ వరకు పలు కార్యక్రమాలను చేపట్టినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణాచార్యులు తెలిపారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి నవరత్న ఖచిత స్వర్ణాభరణాలతో , పరిమళ భరిత పుష్ప మాలలతో అలంకరించి శ్రీ స్వామివారి నిత్య కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులు శ్రీవారి కల్యాణ మహోత్సవాన్ని కన్నుల పండుగగా తిలకించారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి నిత్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో భాగంగా నేడు సుమారు 4000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తులు తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదిప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు. సాయంత్రం స్వర్ణగిరీశున్ని దివ్య విమాన రథోత్సవం భక్తుల గోవింద నామాల నడుమ ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు వేద మంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని ఆర్చించి కర్పూర మంగళహారతులను సమర్పించగా శ్రీవారిని భక్తులు నయనానంద కరంగా దర్శించుకున్నారు. ఈరోజు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని పలువురు ప్రముఖులు దర్శించుకున్నట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## నిరుద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాస పథకం నిలవాలి



**-జూమ్ మీటింగ్ ద్వారా అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు..**
**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**

సోమవారం రోజున కలెక్టర్ జూమ్ మీటింగ్ ద్వారా రాజీవ్ యువ వికాస పథకం పై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షించి పలు సూచనలు ఇచ్చారు. రాజీవ్ యువ వికాస పథకం నిరుద్యోగుల ఆర్థిక ప్రగతిని పెంచేదిగా ఉండాలన్నారు. యూనిట్ల ఎంపిక లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎస్సీ , ఎస్టీ , బిసి , మైనారిటీ , ఈ బి సి నిరుద్యోగుల కుటుంబాలు రాణించే విధంగా రాజీవ్ యువ వికాస పథకం క్రింద యూనిట్లను ఎంపికచేయాలన్నారు. యూనిట్ల ఎంపికలో సమన్యాయం పాటించాలని , మంజూరులో పారదర్శకత ఉండాలన్నారు. లబ్ధిదారులకు యూనిట్ల ఎంపిక విధానం పై అవగాహన కల్పించి మంజూరు జరగాలన్నారు. నిరు ద్యోగుల పాలిట వరంగా రాజీవ్ యువ వికాస పథకం నిలవాలని , సాధికారిత సాధించే విధంగా అధికారులు కృషి చేయాలన్నారు. ఈ జూమ్ మీటింగ్ లో డిఆర్ డిఓ నాగిరెడ్డి , ఎస్సీ కార్పొరేషన్ ఈడి శ్యాంసుందర్ , బీసీ సంక్షేమ అధికారి యాదయ్య , ఎంపీడీఓ లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా కేశబోయిన అశోక్ యాదవ్ నియామకం




**జమ్మికుంట/హుజురాబాద్, మే 26( మన వార్త ప్రతినిధి):** హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని బోర్నపల్లి గ్రామానికి చెందిన కేశబోయిన అశోక్ యాదవ్ జిల్లాలో యాదవులు, బి.సి.ల సామాజిక, రాజకీయ చైతన్యం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్నందున వారి సేవలను గుర్తించి ఆయనను యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గోర్ల అయిలేశ్ యాదవ్ సోమవారం ఉత్తర్వులు జారీ చేసారు. ఈ సందర్భంగా కేశబోయిన అశోక్ యాదవ్ మాట్లాడుతూ నాపై నమ్మకముతో నన్ను యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించినందుకు యాదవ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు గొర్ల అయిలేశ్ యాదవ్ కి, ఇందుకు సహకరించిన యాదవ చైతన్య వేదిక కరీంనగర్ జిల్లా అధ్యక్షులు గొర్ల కొమురయ్య యాదవ్ కి మరియు బాషవేని సమ్మయ్య యాదవ్, పోతరవేన అనీల్ యాదవ్, కేశవేన సంపత్ యాదవ్ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ.. రాష్ట్రంలో యాదవ చైతన్య వేదికను బలోపేతం చేసి యాదవులు, బి.సిల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. బి.సి.లను సంఘటిత పరిచి చట్టసభల్లో బి.సిలకు రిజర్వేషన్ల సాధన కోసం ఉద్యమిస్తామని తెలియజేశారు.

## రద్దీ ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేయాలి..




**-సిపి గౌస్ ఆలం..**
**-పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ..**
**జమ్మికుంట, మే 26( మన వార్త ప్రతినిధి):**
కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం సోమవారం జమ్మికుంట పట్టణాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్టేషన్ కార్యకలాపాలను పర్యవేక్షించారు. పోలీస్ అధికారులతో మాట్లాడి, శాంతిభద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై సమీక్షించారు. అనంతరం, పోలీస్ కమిషనర్ జమ్మికుంట రైల్వే స్టేషన్, గాంధీ చౌరస్తా వంటి ముఖ్యమైన రద్దీ ప్రాంతాలను సందర్శించారు. ఈ ప్రాంతాల్లో ప్రజల భద్రతకు తీసుకుంటున్న చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ వ్యవస్థను పరిశీలించారు. రద్దీ ప్రాంతాల్లో నిఘా పటిష్టం చేయాలని,నేరాల నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ వెంట స్థానిక జమ్మికుంట సీఐ రామకృష్ణ, అధికారులు,సిబ్బంది ఉన్నారు.

## ప్రేక్షకుల్ని ఆకర్షించే కథతో
## 'అనగనగా ఒక రాజు' సిద్ధం




కామెడీ తో ప్రేక్షకుల మనసు దోచే నటుడు నవీన్ పొలిశెట్టి తాజా సినిమాతో మరోసారి బాక్సాఫీస్‌ను కొల్లగొట్టేందుకు సిద్ధమవుతున్నారు. అనగనగా ఒక రాజు" విడుదల చేయనున్నట్లు చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఈ సంక్రాంతి కానుకగా ప్రేక్షకులకు నవ్వుల పండగను అందించనున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాను "జాతి రత్నాలు" ఫేమ్ దర్శకుడు మారి తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రంలో నవీన్ సరసన మీనాక్షి చౌదరి కథానాయికగా నటిస్తున్నారు. మిక్కీ జే మేయర్ సంగీతం అందించగా, తన సంగీత సారథ్యంలో ఇప్పటికే మంచి హిట్ ట్రాక్‌లను అందించడానికి ఆయన సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నవీన్ స్టైల్‌కు తగ్గట్లు వినోదాత్మకంగా, కుటుంబ ప్రేక్షకులను ఆకట్టుకునే కథాంశంతో ఈ చిత్రం రూపొందుతోందని చిత్ర బృందం చెబుతోంది. సంక్రాంతికి మెగాస్టార్ చిరంజీవి సినిమాతో బరిలోకి దిగుతున్న నేపథ్యంలో నవీన్ పొలిశెట్టి సినిమాకు భారీ పోటీ ఉండనుంది. కానీ తన హాస్య నైపుణ్యం, యూత్ ఫాలోయింగ్‌తో నవీన్ ఈ పోటీలో తనదైన మార్క్ చూపించగలడు అని అభిమానులు నమ్ముతున్నారు. కుటుంబ ప్రేక్షకుల్ని ఆకర్షించే కథతో సంక్రాంతి సెలవుల సీజన్‌ను క్యాష్ చేసుకునేందుకు 'అనగనగా ఒక రాజు' సిద్ధంగా ఉంది.

## గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నర్సింలు



**గజ్వేల్ మే 26( మన వార్త ప్రతినిధి జీ మురళి)**
గజ్వేల్ డివిజన్ నూతన ఏసిపి గా పదవీ బాధ్యతలు చేపట్టిన కె. నర్సింలు, ఈరోజు మర్యాదపూర్వకంగా పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ, ఐపీఎస్., మేడమ్ గారిని కలసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేడమ్ గారు అభినందించి గజ్వేల్ డివిజన్ పరిధిలో శాంతి భద్రతలకు పెద్దపీట వేయాలని సూచించారు. మరియు గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేయాలని సూచించారు. మరియు అసాంఘిక కార్యక్రమాల జరగకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. పిడిఎస్ రైస్, ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. మత్తు పదార్థాల రహిత జిల్లాగా ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని సూచించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ముందస్తు ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. దొంగతనాలు జరగకుండా విజబుల్ పోలీసింగ్ పై దృష్టి సారించాలని తెలిపారు. ఎసిపి సార్ వ్యక్తిగత వివరాలు 1995 బ్యాచ్, ఎస్ఐగా ఉమ్మడి మహబూబ్ నగర్, జిల్లాలో పనిచేయడం జరిగింది. సీఐగా సైబరాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ జిల్లాలలో పనిచేయడం జరిగింది. ఏసీపీగా ప్రమోషన్ పొంది అచ్చంపేట, వికారాబాద్, హైదరాబాద్ ఇంటలిజెన్స్, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ హైదరాబాద్ పనిచేస్తూ బదిలీపై గజ్వేల్ ఏసీపీగా పదవీ బాధ్యతలు స్వీకరించారు. కమిషనర్ కార్యాలయం నుండి జారీ చేయనైనది.

## సర్పంచ్ ఆశావహులకు గుడ్ న్యూస్.. పంచాయతీ ఎన్నికలపై కీలక ప్రకటన




**యాదాద్రి భువనగిరి జిల్లా మే / 26 / మన వార్త జిల్లా ప్రతినిధి**
రాష్ట్ర వ్యాప్తంగా ఆశావహులు సర్పంచ్ ఎన్నికల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇప్పటికే స్థానిక సంస్థల పాలకవర్గాల పదవీ కాలం ముగిసి 15 నెలలు కావొస్తుంది. మరోవైపు కేంద్ర ప్రభుత్వం (సెంట్రల్ గవర్నమెంట్) 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేయడంతో గ్రామాల్లో అభివృద్ధి పనులు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ప్రభుత్వం ఎన్నికల నిర్వహణపై ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రజలు కూడా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలోనే పంచాయతీ ఎన్నికల నిర్వహణపై ఓ కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. జూన్ 2 , తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున లోకల్ ఎలక్షన్లపై సర్కార్ పెద్దలు లేదా సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా కీలక ప్రకటన చేయనున్నట్లుగా తెలుస్తోంది. అదేవిధంగా జూన్ 5 లోగా రాష్ట్ర ఎన్నికల సంఘం నుంచి అధికారిక ప్రకటన కూడా రావొచ్చని సమాచారం. అయితే, రాష్ట్ర పంచాయతీరాజ్ , గ్రామీణాభివృద్ధి శాఖకమిషనర్ సృజన , ఇతర ఉన్నతాధికారులతో తాజాగా సెక్రటేరియట్‌లో సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై సమగ్రంగా చర్చించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు పంచాయతీ ఎన్నికల నిర్వహణపై సొంత పార్టీ ఎమ్మెల్యేల నుంచి ఒత్తిడి వస్తున్న నేపథ్యంలో..ఎన్నికల నిర్వహణకు అంతా సిద్ధం చేసి ఉంచాలని సంబంధిత అధికారులకు సీఎం సూచించనట్లుగా సమాచారం. మరోవైపు కొత్త రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లు , సన్నబియ్యం , రాజీవ్ యువ వికాసం లాంటి పథకాలు సర్పంచ్ ఎన్నికల్లో కలిసి వస్తాయని అధికార పార్టీ నేతలు భావిస్తున్నారు. ప్రభుత్వంపై వ్యతిరేకత , హామీల అమలులో విఫలమైన కాంగ్రెస్ పార్టీకి ప్రజలకు సర్పంచ్ ఎన్నికల్లో బుద్ధి చెబుతా రంటూ విపక్ష పార్టీల నేతలు కామెంట్ చేస్తున్నారు. చివరకు ఏం జరుగుతుందో వేసి చూడాల్సిందే.

## చిన్నక్రాంతి కాలనీలో ఊపందుకున్న కాలనీ ఎన్నికల ప్రచారం



**-బావురాజు ప్యానెల్ విస్తృతప్రచారం...**
**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, మే 26, మనవార్త.**
జూన్ 01వ తేదీ ఆదివారం జరుగునున్న చిన్నక్రాంతి కాలనీ ఎన్నికలలో తలపడుతున్న అభ్యర్థులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. నామినేషన్లు ఖరారైన అభ్యర్థులు ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్నారు. బాపురాజు ప్యానెల్ తరుపున కాలనీ వాసులు ఎన్నికల ప్రచారం లో తాము చేయబోయే అభివృద్ధి కాలనీ వాసులకు వివరిస్తున్నారు. కాలనీలో ఉన్న ప్రధానమైన సమస్యలు తీర్చే దిశగా కృషి చేసి, నాయకులపై వత్తిడి తెచ్చి పనులు పూర్తి చేస్తామని బాపు రాజు ప్యానల్ సభ్యులు తెలిపారు. కాబట్టి కాలనీ అభివృద్ధికి కృషి చేసే వ్యక్తులను గెలిపించాలని కోరారు.